క్లుప్తంగా

ఎస్పీకి సన్మానం



ములుగు: నూతనంగా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గురువారం శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిశ నాగరమేశ్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ పెండ్యాల ప్రభాకర్, బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేశ్, మునిగెల మహేశ్, మహేశ్, బోడ ప్రవీణ్, కొమురం నితిన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీకి శుభాకాంక్షలు



మంగపేట: ఏటూరునాగారం ఏఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన సిరిశెట్టి సంకీర్త్‌ను జ్వాలాయూత్, ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్, సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలాయూత్, ట్రస్ట్ సభ్యులు చెల్లుపట్ల ముకుందం, బోడ జయరాజ్, కిరణ్, తరుణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



ములుగు రూరల్: మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శుల నియామకాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం మండలానికి గోవింద్ రాజ్ కుమార్, కొత్తగూడ మండలానికి గుగులోత్ సరేస్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొగిల మహేష్, నాయకులు సురేష్, కుమారస్వామి తిరుపతి, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు గురువారం వాహన తనిఖీ నిర్వహించారు. ప్రయాణికుల గుర్తింపు కార్డులను పరిశీలించి ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నది అడిగి తెలుసుకున్నారు.

సబ్‌స్టేషన్ లింబులపై దూకిన కోతి

షార్ట్ సర్క్యూట్‌తో మృతి.
పరికరాలు ధ్వంసం



మంగపేట: మండలంలోని కమలాపురం 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని మల్లూరు 33/11 కేవీ విద్యుత్ లైన్ లింబులపై ఉదయం కోతి దూకింది. దీంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. కోతి అక్కడికక్కడే మృతి చెందగా మంటల కారణంగా లింబు ఫెయిల్ కావడంతో కరెంటు సరఫరా నిలిచి పోయింది. దీంతో కమలాపురం 33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి మండలంలోని మంగపేట, మల్లూరు, రాజుపేట, అకినేపల్లిమల్లారం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లకు సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న డీఈ పులసం నాగేశ్వర్‌రావు, ఏడీ శైలేందర్‌కుమార్, ఏఈ ప్రశాంత్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో రైతులు, తాగునీటి సరఫరా నిలిచి పోవడంతో సామాన్య ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు సాయంత్రం వరకు దగ్గరుండి కరెంటు పునరుద్ధరించిన ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కొలువుదీరిన సమ్మక్క

కన్నాయిగూడెం: మండలంలోని ఐలాపూర్‌లో జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. గురువారం ఉదయం ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అడవి నుంచి వనంను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. అనంతరం కొండాయి ప్రాంతంలోని దట్టమైన అడవిలో గొంతమ్మ గుట్ట నుంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను మల్లెల వంశస్తులు పూజారి మల్లెల మధుపై తల్లి పూనకమై డోలీల మధ్య భక్తుల అర్తనాథలతో తల్లిని తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో పూజారులు లక్ష్మయ్య, రాఘవయ్య, మల్లెల చిన నర్సయ్య, మల్లెల సమ్మయ్య, యాదగిరి, రవి, శివ తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని సమ్మక్క తల్లి గురువారం సాయంత్రం పూజారులు గద్దెపై ప్రతిష్ఠించారు. సమ్మక్క పుట్టినిల్లు బయ్యక్కపేటలో నిర్వహించే సమ్మక్క జాతరలో భాగంగా చంద వంశీయల పూజారులు బయ్యక్కపేట సమీపంలోని గుట్ట నుంచి పసుపు, కుంకుమ రూపంలో సమ్మక్క తల్లిని పూజారులు డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. పూజారులు సమ్మక్కను తీసుకువస్తున్న దారిలో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మహిళలు ఎదురువెళ్లి నీళ్లు ఆరబోశారు. సమ్మక్క గద్దెపైకి వస్తున్న వేడుకను చూసేందుకు సమీపంలోని గ్రామస్తులు తరలివచ్చారు. గద్దెపై కొలువుదీరిన సమ్మక్కకు నేడు (శుక్రవారం) భక్తులు మొక్కులు చెల్లించుకునున్నారు.

వనదేవతలను దర్శించుకున్న అధికారులు

మేడారం సమ్మక్క సారలమ్మ టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ ప్రాజెక్టు సీజీఎం మోహన్‌రావు, భూపాపల్లి ఎస్ఈ మల్చూర్‌లు గురువారం అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులకు పూజలు నిర్వహించారు. అధికారులకు పూజారులు సన్మానించి, అమ్మవార్ల ప్రసాదం అందించారు. అనంతరం జాతరలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. మేడారంలో ఏర్పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, ఆలయ పరిసరాల్లో విద్యుత్ ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డీఈ నాగేశ్వరరావు, తాడ్వాయి ఏఈ వేణుకుమార్, సిబ్బంది ఉన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని కొండాయిలో నాగులమ్మ, గోవిందరాజులు, సారలమ్మ జాతర కొనసాగుతుంది. గురువారం కొండాయిలోని గుట్ట నుంచి పెద్ద దేవుడు గద్దెకు చేరుకోవడంతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కులు సమర్పించారు. మల్యాల, దొడ్ల, కొండాయి గ్రామాలు భక్తులతో కిక్కిరిపోయింది.

వనదేవతలకు హిజ్రాల మొక్కులు

మేడారంలో హిజ్రాల నృత్యాలు, ఆటపాటలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం అమ్మవార్లకు బంగారం, చీరసారలను సమర్పించారు.



ఎస్ఎస్ తాడ్వాయి: సమ్మక్క తల్లిని గద్దెపైకి తీసుకొస్తున్న పూజారులు



మేడారంలో నృత్యాలు చేస్తున్న హిజ్రాలు



ఏటూరునాగారం: గోవిందరాజును దర్శించుకుంటున్న భక్తులు



కన్నాయిగూడెం: అడెరాలను తీసుకువస్తున్న పూజారులు



ఎస్ఎస్ తాడ్వాయి: తరలివచ్చిన భక్తులు



ట్రాన్స్‌కో అధికారులను సన్మానిస్తున్న పూజారులు

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే



ఐలాపురంలో పూజలు చేస్తున్న సీతక్క

ఏటూరునాగారం: మండలంలోని కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ, సారలమ్మ, ఐలాపురంలోని సమ్మక్క, సారలమ్మలను ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్లతో ప్రజలతో మమేకమై నృత్యాలు చేశారు. అనంతరం ఆమె కొండాయిలో మాట్లాడుతూ.. ఈ నెల 6న మేడారం సమ్మక్క–సారలమ్మ వన దేవతలను దర్శించుకొని రేవంత్‌రెడ్డి హాథ్‌సేహాథ్ పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం కోసం రేవంత్‌రెడ్డి ములుగులో తొలి పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్ర విజయవంతం ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా కొండాయి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలకు హాజరై ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జెడ్పీటీసీ నమ కరంచంద్ గాంధీ, మండల అధ్యక్షుడు చిటమట రఘు, ఎండీ అఫ్సర్ పాషా, మైల జయరాం రెడ్డి, నర్సింహారావు, ఎంపీపీ జనగాం సమ్మక్క, జాడి రాంబాబు, యానయ్య, ఎంపీటీసీ గుడ్ల శ్రీలతదేవేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ రవి, మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు సులేమాన్ ఉన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం: ఆశవర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రొయ్యూరు పీహెచ్‌సీ ఎదుట ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రొయ్యూరు వైద్యాధికారి వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సరిత, మాధవి, విజయలక్ష్మి, శారద తదితరులు ఉన్నారు.



ధర్నా వద్ద మాట్లాడుతున్న దావూద్

కంటి పరీక్షలు నిర్వహించాలి



ములుగు: వివరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య

ములుగు: శిబిరానికి వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. సాంకేతిక లోపాలను అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిక్ క్వాలిటీ కంట్రోల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డితో కలిసి డాటా ఎంట్రీ ఆపరేటర్ల పనితీరును పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. వివరాలను తప్పులు లేకుండా రికార్డులో పొందుపరచాలని అన్నారు. 11రోజుల్లో 31,463మందికి పరీక్షలు నిర్వహించి 4,429మందికి రీడింగ్ గ్లాసులు అందించామన్నారు. 3,312 మంది కోసం ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి రాజన్న, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పాయం జయలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు.



వాజేడు: కంటి పరీక్ష చేయించుకుంటున్న సర్పంచ్ జయలక్ష్మి

రామన్నగూడెం విద్యార్థిని ప్రతిభ



వైజ్ఞానిన సదస్సులో ప్రదర్శిస్తున్న రక్షిత

ఏటూరునాగారం: దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన జూనియర్స్ విభాగంలో ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని గారా రక్షిత నాల్గవ స్థానంలో నిలిచిందని హెడ్మాస్టర్ సూర్యనారాయణ గురువారం తెలిపారు. విద్యార్థిని గైడ్ టీచర్ గూడూరు శ్యామ్ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య విజ్ఞాన సంస్థ, కర్ణాటక, భారత సాధారణ విద్యా మంత్రిత్వాఖలచే సంయుక్తంగా జనవరి 27 నుంచి 31 వరకు ఐదు రోజులుగా కేరళ రాష్ట్రంలోని త్రిశూల్‌లో జరిగిన 34 వ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2023 ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జీవన్ బాబు, కేరళ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ, విద్యాశాఖ చైర్మన్ డేవిస్, కేరళలోని త్రిశూర్ జిల్లా ప్రముఖ నాయకుల చేత నాల్గవ బహుమతి గారక్షిత అందుకున్నారు. గైడ్ శ్యామ్‌సుందర్ రెడ్డి, విదార్థిని రక్షితను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

280 లీటర్ల గుడుంబా స్వాధీనం

ఏటూరునాగారం: ఛత్తీస్‌గఢ్ నుంచి అక్రమంగా మండలంలోని పలు ప్రాంతాలకు తరలిస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన పాన్‌కింది రవి, గట్టు రవి, గట్టు రమేష్, మడకం సతీష్‌లు కలిసి ఆటో, బైక్‌లో గుడుంబాను తరలిస్తుండగా గురువారం రొయ్యూర్ సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 280 లీటర్ల గుడుంబా, 8 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని, ఆటో, బైక్ సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామన్నారు. అలాగే నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ వెల్లడించారు.



అరెస్టు చూపిస్తున్న ఎక్సైజ్ సీఐ అశోక్

కరెంటు కష్టాలు



తడి లేక ఎండుతున్న కరేద(వెద చల్లిన వరి)

- మండలంలో వ్యవసాయ విద్యుత్ కోతలు
- పది రోజులుగా ఇదే పరిస్థితి
- ఎండుతున్న పంటలు

పది రోజుల నుంచి మండలంలో వ్యవసాయ విద్యుత్ కోతలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఏ సమయంలో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. గంట వచ్చి.. పోతుండడంతో తడిచిన మడులే మళ్లీ తడుస్తున్నాయి. దీంతో రైతులు పొలాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కోతలకు గల కారణం తెలియక ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులు పడ్డారు.
- వాజేడు



ఎండుతున్న మొక్కజొన్న

మండలంలో సుమారు 1700 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు ఉన్నాయి. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్‌లో సమయం సందర్భం లేకుండా విద్యుత్ సిబ్బంది కొతలను విధిస్తున్నారు. మండల వ్యాప్తంగా మిర్చి 5690 ఎకరాల్లో సాగు చేయగా, మొక్కజొన్న 530, వరి 3000, వెరుశెనిగ 832, పెసర 370, మినుము 68 ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ అధికారలు తెలిపారు. సాగు చేసిన మిర్చి పంట కోత దశలో ఉంది. మండల వ్యాప్తంగా వరి నాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. మొక్కజొన్న కూడా కంకి వదిలే స్థాయికి చెరుకుంటుంది. మిగిత పంటాలు కూడా చివరి దశకు చేరుకున్నాయి. దీంతో ఈ పంటలకు తడులు ఎక్కువగా అవసరం. ఈ సమయంలో విద్యుత్ కోతలు విధిస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చొట్ల వరికి నీరందక పొలాలు ఎండిపోతున్నాయి. రాత్రి సమయాల్లో ఇస్తున్నామని అధికారులు అంటున్నా ఏటైంలో వస్తుందో తెలవదని రైతులు వాపోతున్నారు. ఉదయం విద్యుత్ సరఫరా ప్రారంభమై గంట సేపు మోటార్లు నడవక ముందే ట్రిప్పు అవుతోంది. మళ్లీ ఎప్పుడు వచ్చేది తెలవడం లేదు. మళ్లీ వచ్చి గంట నడిచి మళ్లీ సరఫరా నిలిచిపోతుంది. దీంతో తడిచిన మడులు మళ్లీ తడుస్తున్నాయని, చివర మడులకు నీరు అందడంలేదని రైతులు వాపోతున్నారు. రాత్రిపూట కాకుండా పగటిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

పొలం ఎండిపోతోంది



విద్యుత్ సరిగా రాక పొలం మొత్తం ఎండిపోతుంది. కరంటు ఎప్పుడు ఇస్తారో తెలియదు. కరంటు ఏ సమయంలో ఉంటుందో తెలవటం లేదు. కరంట్ కోతలు ఇలానే ఉంటే వరి పొలం వదిలేసుకోవాల్సి వస్తుంది.
- ఎట్టి వెంకటేశ్వర్లు, రైతు

గతంలో లాగా ఇవ్వాలి



మొక్కజొన్న చేనుకు తడి ప్రస్తుతం చాలా అవసరం. రోజుకు రెండు మడులు(అర ఎకరం) మాత్రమే తడుతస్తుంది. దీంతో మిగతా జొన్న చేను ఎండిపోతుంది. కరెంటును గతంలో ఇచ్చిన విధగా 24 గంటలు ఇవ్వాలి.
- యాలం సుధాకర్, రైతు



వదలిపోయిన మిర్చి



ఎండిపోయిన మడి

వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు, మహిళలకు, యువతకు వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్‌తో కలిసి మాట్లాడారు. భారతదేశ అభివృద్ధిని ప్రపంచదేశాలు గుర్తించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ఆర్థిక అభివృద్ధిని మెరుగు పరిచే విధంగా ఉందన్నారు. నాయకులు గణపతి, దొంగల రాజేందర్, మధుసూదన్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

చిట్యాల: మండలంలోని గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని వరికోల్‌పల్లి, నైన్‌పాక, జడల్‌పేట, బావుసింగ్‌పల్లి, గోపాలపూర్, ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్, చిట్యాల, ఏలేటిరామయ్యపల్లి, చింతకుంటరామయ్యపల్లి, కైలాపూర్ గ్రామాలలో సీసీ రోడ్లకు, నైన్‌పాక, ఏలేటిరామయ్యపల్లి, కైలాపూర్ గ్రామాలలో రూ.60లక్షల నిధులతో నూతన గ్రామపంచాయితీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందన్నారు. గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా అన్ని సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. చల్లగరిగలో తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బావుసింగ్‌పల్లి, ముచినిపర్తి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు: సీపీఎస్ ఉద్యోగ సంఘం క్యాలెండర్‌ను గురువారం జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రసూనారాణి, సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంత్, గుల్లగట్టు సంజీవ, మాదూరి నాగేశ్వర్‌రావు, వినీత్, దిలీప్, కిషోర్, కిర్మాని, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ జగదీశ్